క్లుప్తంగా

సీఎం సహాయనిధి పేదలకు వరం



చారకొండ: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సూగురి సునీతకు రూ.19 వేలు, పబ్బు రాములుకు రూ.22 వేలు, నేనావత్ ఐశ్వర్యకు రూ. 60 వేలు సీఎంఆర్ఎఫ్ నుంచి నిధుల మంజూరయ్యాయి. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాధితులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సుగూరి శ్రీనివాస్,ఆంగోతు భాస్కర్ తదితరులు ఉన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తత అవసరం



కల్వకుర్తి రూరల్: విష జ్వరాలపై అప్రమత్తత అవసరమని జిల్లా వైద్య శాఖ అధికారి రవికుమార్ అన్నారు. మంగళవారం రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాల నమోదు తీరును అడిగి తెలుసుకుని నివారణ చర్యలు, వైద్యంపై సిబ్బందితో చర్చించారు. ఆస్పత్రిలో మందుల లభ్యతను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన వైద్యం మార్గ నిర్దేశం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి సమస్యలపై సిబ్బందితో వైద్యాధికారి చర్చించారు. వైద్యుడు అతఉల్లాఖాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కటికే శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి స్పందించి రూ.20 వేలు సమకూర్చారు. మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. జయసింహారెడ్డి, బాలకిష్టి, ఆనంద్, అశోక్, మల్లేష్ గౌడ్, పాండు, జాంగిర్, జంగయ్య, ఇదమయ, శివ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖకు స్థలం అప్పగింత



లింగాల: మండల శివారులోని అచ్చంపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న 710 సర్వే నంబర్‌లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం రెవెన్యూ అధికారులు గుర్తించి గిరిజన సంక్షేమ శాఖకు అప్పగించారు. వసతి గృహం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందని డీటీడీఓ ఫిరంగి తెలిపారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వరసింగ్, ఏఈ రగు, ఆర్ఐ అనిల్, సర్వేయర్ రాంబాబు, హెచ్‌డబ్ల్యూఓ బాలస్వామి పాల్గొన్నారు.

'దళితులు ప్రతిఘటన ఉద్యమాలకు సిద్ధం కావాలి'



నాగర్‌కర్నూల్ రూరల్: దళితులు ప్రతిఘటన ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎం బాల్‌నర్సింహ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న దళిత వాయిస్ మాసపత్రికను ఆయన విడుదల చేశారు. దళితులను చైతన్యం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి, బీఎంపీ జిల్లా నాయకులు విజయ్, శ్రీను, శివశంకర్, రాము, రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

నీళ్లున్నా నిరుపయోగమే..

- మత్తడి పారుతున్న గౌరారం చెరువు
- కాల్వల నిర్మాణం లేక వృథాగా పోతున్న నీరు



పూర్తిస్థాయిలో నిండిన గౌరారం ఊర చెరువు

తెలకపల్లి: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని గౌరారం చెరువుకు జలకళ సంతరించుకుంది. కేఎల్ఐ కాల్వ ద్వారా విడుదల చేసిన నీటితో పాటు కురిసిన వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండటంతో అలుగుపై నుంచి నీరు దూకుతోంది. చెరువు కింద కాల్వలు నిర్మించకపోవడంతో చెరువునీరు వృథాగా పోతోంది. ఐదేళ్ల నుంచి చెరువు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దూకుతోంది. గౌరారంలో ఆరేళ్ల కిందట పూడికతీత పనులు చేపట్టారు. చెరువు ఆయకట్టు 300 ఎకరాల పొలాలు ఉన్నాయి. కాని కాల్వల నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఆయకట్టు కింద ఉన్న పొలాల్లో రైతులు పంటలు పండించుకోలేక పొలాలు బీడుగా వదిలేశారు. పొలాల్లో కంపచెట్లు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. గ్రామస్తులు కొంత మంది మత్స్యకారులు మట్టి సంచులు, రాళ్లు అడ్డుగా పెట్టి తూములు మూశారు. చెరువుల్లో నిండుగా నీరు ఉన్న రైతులకు ఉపయోగం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాల్వలు లేక ఇబ్బందులు

చెరువు కింద కాల్వలు నిర్మించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయకట్టు పొలాలకు నీరు లేకపోవడంతో పొలాల్లో బీడుగా మారాయి. దీంతో దాదాపు అన్ని ఎకరాల్లో కంపచెట్లు దర్శనమిస్తున్నాయి. అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించి ఎవరు స్పందించడం లేదని రైతులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాల్వల నిర్మాణం చేపట్టాలి



చెరువు కింద కాల్వల నిర్మాణం చేపట్టాలి. నీర వృథా కాకుండా చర్యలు తీసుకోవాలి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. పంట పొలాలు బీడుగా మారుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

బోయ మల్లయ్య, రైతు గౌరారం

రైతుల నుంచి ఫిర్యాదులు లేవు

గౌరారం చెరువు ఆయకట్టు 300 ఎకరాలు ఉన్నాయి. చెరువుల కింద కాల్వల నిర్మించాలని రైతుల నుంచి ఫిర్యాదులు అందలేదు. కాల్వల నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

– శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ, తెలకపల్లి

ఓటరు జాబితా విడుదల



కల్వకుర్తి రూరల్: మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించిన ఓటరు జాబితాను మంగళవారం ఎంపీడీఓ వెంకటరాములు విడుదల చేశారు. జాబితా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు.

చారకొండ: మండలంలోని 17 గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాను ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్ నాయక్ విడుదల చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 21,176 మంది ఉన్నారన్నారు. ఏపీఓ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

చారకొండ: మండలంలోని తుర్కలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం లింక్వెల్ టెటిసిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆ సంస్థ జనరల్ మేనేజర్లు మోహన్‌రావు, అచ్యుతారెడ్డిలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ఆపరేషన్ మేనేజర్ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస రావు, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

చీడపీడల నివారణతో అధిక దిగుబడి

తాడూరు: చీడ పీడల నివారణతో అధిక దిగుబడి సాధ్యమని పాలెం కేవీకే శాస్త్రవేత్తలు డా.శంకర్, దివ్యవాణి అన్నారు. మంగళవారం మండలంలోని ఇంద్రకల్, రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. పత్తి పంటలో నీరు నిల్వ ఉండడంతో మొక్కలు ఎరుపురంగుగా మారాయని గుర్తించారు. మొక్కలు కుళ్లిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరి తెగులు నివారణపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీరాం, ఏఈఓ శ్రీకాంత్, రైతులు, రావేఫ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

యూరియా అక్రమంగా తరలిస్తే చర్యలు

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం, మంచాలకట్ట గ్రామాల్లోని ఘాట్ల వద్ద ఇంజన్‌బోట్ల యజమానులతో మంగళవారం వ్యవసాయ అధికారులు కొల్లాపూర్ ఏడీఏ చిన్నహుస్సేన్, ఏఓ వికాస్‌లు సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణ నుంచి యూరియా అక్రమంగా బోట్ల ద్వారా రాయలసీమ ప్రాంతానికి తరలించడంతో మండల యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచారు. వ్యవసాయ అధికారులు పెంట్లవెల్లి సొసైటీలో విచారణ చేపట్టారు. ఇప్పటి నుంచి రైతులకు కాకుండా దళారులకు యూరియాను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఏడీఏ ఇంజన్‌బోట్ల యజమానులను హెచ్చరించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో మంగళవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల, పూనకాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

నిధులు విడుదల చేయాలి

అచ్చంపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కా లర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాల ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ మాధవికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ప్రవీణ్, విజయ్, సోను, శివ, రమేష్, శిరీష, మానస, కీర్తి పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం రాష్ట్ర టెలికాం బోర్డు సభ్యుడు శ్రీనివాస్ బహదూర్, మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డిలు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు ఉస్మాన్, రవూఫ్, దేవస్వామి, భాస్కర్‌రెడ్డి, షేక్ ముబారక్, మాధవులు, సురేందర్, మల్లయ్య, దామోదర్‌రెడ్డి, రమణ, రమేష్, తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై అవగాహన

మన్ననూర్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధికారి సుధాకర్ సమక్షంలో మంగళవారం మహిళా హక్కులు, భద్రత లైంగిక సంబంధిత చట్టాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. డొమెస్టిక్ హింస, పోక్సో చట్టం, లింగ సమానత్వం, పీఓసీఎస్ఓ, సఖీ హెల్ప్‌లైన్ 181 తదితర వాటి గురించి వివరించారు. వైద్యాధికారులు శ్రీవాణి, జాన్సన్, సూపర్‌వైజర్లు మార్తమ్మ, రాజేశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



పదరలో నినాదాలు చేస్తున్న ఆశవర్కర్లు, సీఐటీయూ నాయకులు

అమ్రాబాద్/మన్ననూరు: ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లేష్ డిమాండ్ చేశారు. పదర మండల కేంద్రంలో మంగళవారం ఆశావర్కర్ల మండస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లకు వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 11న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆశ వర్కర్ల మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మన్ననూర్‌లోని పీహెచ్‌సీ ఆవరణలో ఆశా కార్యకర్తలతో సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లేష్ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమ్రాబాద్‌లో గోపాల్, మన్ననూర్‌లో పీహెచ్‌సీ ఆశా కార్యకర్తల అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి నిర్మల, ఉపాధ్యక్షురాలు పద్మ, సహాయ కార్యదర్శి రాములమ్మ, నారమ్మ, గాయిత్రి గ్రేసమ్మ, అంజనమ్మ, తదితరుల పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి

కోడేరు: ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండాలని డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఫివర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. సూపర్‌వైజర్ పద్మావతి, తయాబ్, ఫార్మాసిస్టు దిలీఫ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌పై కుట్ర పూరితంగా సీబీఐ దర్యాప్తు



లింగాలలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

లింగాల/వెల్దండ: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ప్రభుత్వం కుట్ర పూరితంగా సీబీఐ దర్యాప్తుకు పూనుకుటుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కేటీ తిర్పతయ్య విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బురద రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణాజీకి వినతిపత్రం అందజేశారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌పై సీబీఐ విచారణ చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. లింగాల మాజీ సర్పంచు కోనేటి తిర్పతయ్య, వెల్దండలో ప్రసాద్, అశోక్, కొండల్, శేఖర్, రఘుగౌడు, గణేష్, సైదులు, శ్రీను, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతువేదిక ట్రాన్స్‌ఫార్మర్ మాయం



ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తుకెళ్లడంతో ఖాళీ తీగలతో ఉన్న స్తంభం

బల్మూర్: మండలంలోని కొండనాగుల సెక్టార్ రైతు వేదిక భవనానికి విద్యుత్ సరఫరా చేసేందుకు 10 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. జూన్ 20న ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు నోచుకోవడంతో ఏఈఓ రత్నకర్‌రావు స్థానిక లైన్‌మెన్ నిరంజన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో విద్యుత్ సిబ్బంది మరమ్మతు చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను యథావిధిగా బిగించకుండా నిర్లక్ష్యంగా రైతు వేదిక ఆవరణంలో వదిలేశారు. సుమారు నెల రోజుల పాటు అక్కడే ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు గమనించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తుకెళ్లారు. ఈ విషయాన్ని ఏఈఓ లైన్‌మెన్‌కు సమాచారం ఇచ్చారు. తమకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం ఇవ్వడంతో జూలై 29న ఏఈఓ బల్మూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాని ఇప్పటి వరకు బాధ్యులైన సంబంధిత విద్యుత్ శాఖ లైన్‌మెన్‌తో పాటు, ఏఈ ఏమాత్రం స్పందించక పోగా, విచారణ కూడా చేపట్టలేదు. రైతు వేదిక భవనంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో అంధకారంలో మగ్గుతోంది.

అధికారుల నిర్లక్ష్యంతోనే..

మరమ్మతు చేయించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే యాథావిధిగా బిగించకుండా లైన్‌మెన్ నిర్లక్ష్యం వహించారు. సుమారు నెల రోజుల పాటు బిగించకుండా రైతు వేదికలో ఉంచడంతో కొందరు దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎత్తుకెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఓ పౌల్ట్రీఫామ్ వద్ద బిగించారని సమాచారం.

విచారణ చేస్తున్నాం

ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ సుధాకర్‌రావును వివరణ కోరగా ఏఈఓ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాఖ పరంగా డీటీఆర్ నంబర్‌ను చెక్ చేస్తున్నాం. సిబ్బంది ప్రమేయం ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం. త్వరలోనే ప్రత్యమ్నాయంగా రైతు వేదికలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

కేసు నమోదు

బల్మూర్: మండల కేంద్రంలోని మీసేవా కేంద్రంపై సోమవారం రాత్రి దాడి చేసి పరికరాలు ధ్వంసం చేసిన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం మండలంలోని అంబగిరి గ్రామానికి చెందిన వి.దేశ్యా మీసేవా కేంద్రంలోకి ప్రవేశించి అందులో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశాడు. ల్యాప్ టాప్, రెండు మానిటర్లు, రెండు ప్రింటర్లు దెబ్బతిన్నాయి. మీసేవా నిర్వాహకుడు శక్రునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈఘటనపై వివిధ మండలాలకు చెందిన మీసేవా కేంద్రాల నిర్వాహకులు బల్మూర్‌కు చేరుకొని నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేఎల్ నారాయణ, గోపి, బాల్‌రాజ్, అరవింద్‌గౌడ్, రాజేష్, హైమద్ పాష, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రంపై దాడి సరికాదు

కందనూలు: బల్మూరు మండల కేంద్రంలో మీసేవ కేంద్రంపై దాడి సరికాదని మీసేవా పరిరక్షణ కమిటీ నాయకులు రఫీక్‌ఉర్‌రెహ్మాన్, కొమ్ము మన్యం పేర్కొన్నారు. మంగళవారం వారు దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంకు వినతిపత్రం అందజేశారు. దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించాలని కోరారు. అమరేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేత వైఎస్సార్



ఉప్పునుంతలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల నివాళులర్పిస్తున్న నాయకులు



తెలకపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

❖ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్, తిరుపతి గౌడ్, నాయకులు హబీబ్, మాజీ కౌన్సిలర్లు కావలి శ్రీను, నిజాం తదితరులు పాల్గొన్నారు.

❖ అచ్చంపేటలో వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జన హృదయ నేత వైఎస్సార్ అని ఆయన కొనియాడారు. తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

❖ ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తా వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మేకల రామచంద్రయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.

❖బిజినేపల్లి పీహెచ్‌సీలో కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, కే.తిరుపతయ్య, పండ్ల పాషా, వెంకటస్వామి, నసీర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

❖ కొల్లాపూర్‌లో శ్రీవాణి విద్యాలయంలో విద్యాలయంలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్‌లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు పంపిణీ చేశారు.



నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



బిజినేపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

❖ కొల్లాపూర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మాజీ సర్పంచ్ మేకల నాగరాజు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

❖ కల్వకుర్తి మండలం మార్చాలలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ వర్ధంతిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖ రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ చేపట్టిన పథకాలను వివరించారు.

❖ తెలకపల్లి, తాడూరు, పెద్దకొత్తపల్లి, వెల్దండ, అమ్రాబాద్, తిమ్మాజిపేట మండలాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

అక్రమ కట్టడాలపై ఫిర్యాదు

కందనూలు: జిల్లా కేంద్రంలోని ఐఎంబీ మిషన్ కంపౌండ్‌లో కొందరు క్రైస్త వ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలను చేపడుతున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఐఎంబీ చర్చి జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడ అక్రమకట్టడాలు చేపడితే అధికారులకు ఫిర్యాదు చేస్తే పనులు నిలిపివేసినట్లు గుర్తి చేశారు. మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు చేపడుతున్నారని అధికారుల వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

అంగన్‌వాడీ భవనానికి స్థల పరిశీలన

పెంట్లవెల్లి: మండలంలోని సింగవరంలో అంగన్‌వాడీ కేంద్రం కోసం ఎంపీడీఓ దేవేందర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సింగవరంలో రూ.8 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనం మంజూరు కావడంతో మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్, కురుమయ్య, వెంకటస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రెల కాపరి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యుదాఘాతంతో గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ గోవర్ధన్ వివరాల ప్రకారం మండలంలోని బొందలపల్లి గ్రామానికి చెందిన దండుమాసయ్య (60) గొర్రెలు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం గొర్రెలను మేపేందుకు బౌరాసిపల్లి వద్దకు వెళ్లగా వ్యవసాయపొలంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో కొంతకాలంగా తాగునీరు సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక నిధులు రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీంతో మంగళవారం ఎంపీడీఓ దేవేందర్ కాలనీలో రెండు తాగునీటి బోర్లు డ్రిల్లింగ్ చేశారు. పుష్కలంగా నీరు రావడంతో మోటారు బిగించి తాగునీటి సమస్య తీర్చారు.

గ్రీన్ చానెల్‌లో వేతనాలు ఇవ్వాలని ధర్నా

బిజినేపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు ఎలాంటి సమస్యలు రాకుండా గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ కమిటీ మండల నాయకులు రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ కథలప్పకు వినతిపత్రం అందజేశారు. గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు శ్రీశైలం, జశ్వంత్, రాము, రామకృష్ణ, కథల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వెల్దండ: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ కురుమూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్: మండలంలోని సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, మహేష్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై విస్తృత ప్రచారం చేయాలి



బిజినేపల్లి: స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేయాలని బీసీ రాష్ట్ర నాయకుడు కే.తిరుపతయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావే శం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. ఈ విషయాన్ని కిందిస్థాయి నాయకత్వం గమనించి పోటీకి సిద్ధమవ్వాలన్నారు. గంగనమోని తిరుపతయ్య, రామన్‌గౌడు పాల్గొన్నారు.

ఘనంగా పూజలు, నిమజ్జనం



బల్మూర్ మండలం చెన్నారంలో పూజలు చేస్తున్న భక్తులు



తిమ్మాజిపేటలో నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయకుడు